క్లుప్తంగా

దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: దూదేకుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని నూర్‌బాషా, దూదేకుల, ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా కోరారు. ఈ మేరకు బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, సభ్యులు కిషోర్‌గౌడ్, ఉపేంద్రాచారికి గురువారం ఆయన వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు. దూదేకులను బీసీ–బీ నుండి బీసీ–ఈలోకి మార్చడమే కాక కులవృత్తుల వారికి ఇస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయం వర్తింపచేయాలని కోరారు. ఖాదర్, బాబా ఫకృద్దీన్, ఆజమ్ పాల్గొన్నారు.

ఉత్సవాల పేరుతో రాజకీయ ప్రచారం

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో కేసీఆర్ ప్రజాధనాన్ని ఖర్చు చేసి తన రాజకీయ ప్రచారం చేసుకున్నారని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. గురువారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో గడ్డం వెంకటనర్సమ్మ మొదటి వర్ధంతి సభ సందర్భంగా ఆయన మాట్లాడగా గుర్రం అచ్చయ్య, ఆవులవెంకటేశ్వర్లు, జి.రామయ్య, సీవై పుల్లయ్య, ఆవుల అశోక్, మలీదు నాగేశ్వరరావు, ఝాన్సీ, మంగతాయి, శిరోమణి, ఆజాద్, కె.శ్రీనివాస్, అరుణోదయ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదంలో కేసు

తిరుమలాయపాలెం: మండలంలోని హస్నాబాద్ గ్రామంలో స్థలం వివాదంపై పలువురిపై గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నూకల జనార్థన్‌రెడ్డి సంబంధించిందిగా చెప్పుకుంటున్న స్థలంలో గ్రామానికి చెందిన పసలాది దుర్గయ్య స్థలం తమదేనని ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కొందరు దుర్గయ్య నిర్మాణ గోడలను కూల్చివేశారు. దీంతో ఆగ్రహించిన దుర్గయ్య, కుటుంబ సభ్యులు తమ గోడను నూకల జనార్థన్‌రెడ్డి ఇంటిపై దాడికి పాల్పడి ట్రాక్టర్, గోడలు, సామగ్రిని ధ్వంసం చేశారు. దీంతో జనార్థన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడ్డ దుర్గయ్య, నవీన్, లాలు, అనిల్ నర్సమ్మ, మధు, నవీన్‌లపై, అదే విధంగా దుర్గయ్య ఇంటి గోడలను ధ్వంసం చేసిన మాగి రామ్మూర్తి, బాబు, సీతారాంరెడ్డి, వీరస్వామి, లక్ష్మణ్, భారతమ్మ, వెంకటమ్మ, నాగమ్మలపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ కమిటీ ఎన్నిక

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల జిల్లా నూతన కమిటీని గురువారం వైరా రోడ్డులోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధర్నాసి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె.హసీం షరీఫ్, ఉపాధ్యక్షులుగా దారా వీరబాబు, కోశాధికారిగా ఐలూరి వెంకటేశ్వరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఉమా మహేశ్వరావుతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు జడల అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు షరీఫ్, గిరి, రామకృష్ణ, సోమయ్య, లింగమూర్తి, జయరాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, భాస్కర్, సురేష్, కరుణాకర్, హరి, రవి, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ కమిటీ ఎన్నిక

తిరుమలాయపాలెం: వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల కమిటీని గురువారం తిరుమలాయపాలెంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడిగా బయ్య మలయ్య, అధ్యక్షురాలిగా అజ్మీర భారతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చింతిరాల నాగభూషణం నాయకులు పగిడిపల్లి బాబు, సైదాబి, నర్సమ్మ, వీరభద్రం, కమలమ్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మంఅర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ అన్నారు. నగరంలోని ఖానాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ బృందం సమస్యలపై గురువారం సర్వే నిర్వహించారు. శరత్, సాయి చరణ్, మహేష్, వేణు, పవన్ పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

ఖమ్మం సహకారనగర్: జిల్లాలోని పలు ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఇష్టారీతిన వసూళ్లు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవిబాబుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆజాద్ మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అకాడమీలు, కోచింగ్ సెంటర్లతో నిర్వహిస్తున్నారని, అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. వెంకటేష్, తరుణ్, రాకేష్, శివ, సాయి, పార్థు తదితరులు పాల్గొన్నారు.



ఈ గతేంటి..



సమస్య వివరిస్తున్న గురుకుల సిబ్బంది(ఫైల్)



కుప్పలుగా వాలిన ఈగలు

కుప్పలుకుప్పలుగా ఈగలు

- ప్రజలు, కస్తూర్బా గురుకుల విద్యార్థుల అవస్థలు
- విషజ్వరాల బారిన పడతామని ఆందోళన
- కలెక్టర్ దృష్టికి సమస్య..

రఘునాథపాలెం: మండలంలోని రఘునాథపాలెం, శివాయిగూడెం పరిసరాల్లో కొన్ని రోజులుగా ఈగలు కుప్పలుతో నివాసులు నరకయాతన పడుతున్నట్లు వాపోతున్నారు. వర్షం లేకుండా ఎలాంటి మురుగు నీరు లేకుండా ఈగలు పెద్ద సంఖ్యలో నివాసాల్లో సంచరించడంతో విషజ్వరాల బారిన పడతామోమని నివాసులు భయపడుతున్నారు. ఆహార పదార్థాలు కలుషితమే కాకుండా, కంటిమీద కునుకు లేకుండా ఇబ్బందికి గురి చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రఘునాథపాలెంలోని కేటీఆర్ డ్రీమ్‌హౌస్ కాలనీతో పాటు, పక్కనే ఉన్న కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో, సమీపంలోని శివాయిగూడెంలో నివాసాల్లో కుప్పలు కుప్పలుగా ఈగలు సంచారంతో ఇబ్బంది పడుతున్నట్లు చెపుతున్నారు. సమీపంలోని రఘునాథపాలెం తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పోలీసు స్టేషన్‌లో సైతం ఈగలు మోత మోగిస్తున్నాయంటున్నారు. గతంలో ఎన్నడు ఈ బెడద ఎదురవ్వలేదని ఈగలతో ఇబ్బంది పడుతున్నట్లు చెపుతున్నారు. నివాసాల్లో తలుపు తీస్తే చాలు కుప్పలు ఈగలు ఇంట్లోకి దూసుకోస్తున్నాయని వాటిని తరిమితే తప్పా నివాసాల్లో ఉండే పరిస్థితి లేదంటున్నారు. ఒకప్పుడు దోమల నివారణకు మెస్ డోర్లు ఏర్పాటు చేసుకుంటే ఇప్పుడు మాత్రం ఈగలు నియంత్రణకు వాడాల్సి వస్తుందంటున్నారు. డోర్లకు సైతం కుప్పలు వాలుతున్నాయని, గచ్చు, గాబుల్లో ఇలా ఎక్కడ పడితే అక్కడే ఈగలు స్వైర విహారంతో నరకయాతన పడుతున్నట్లు చెబుతున్నారు.

కలెక్టర్ దృష్టికి సమస్య...

కస్తూర్బా గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదులు శంకుస్థాపనకు వచ్చిన కలెక్టర్ వీపీ గౌతమ్ దృష్టికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమీపంలోని గ్రామాల ప్రజలు కొంతకాలంగా ఈగల బెడదతో నరకయాతన పడుతున్నట్లు దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు గల కారణాలుపై కలెక్టర్ ఆరా తీశారు. సమీపంలో కోళ్ల ఫారం ఉన్నట్లు దాని ప్రభావంతో ఎమైనా ఈగలు బెడద ఉందని అని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ సంబంధిత అధికారులను కోళ్ల ఫారం నిర్వహణపై ఆరా తీయాలని, పోల్యూషన్ అధికారులు పరిశీలించాలని సూచించినట్లు తెలిసింది. ఈగలు నియంత్రణకు చర్యలు తీసుకోకపోతే ఆహారం కలుషితం అయి విషరోగాల బారిన పడే ప్రమాదం ఉందని చెపుతున్నారు.

చాలా ఇబ్బందిగా ఉంది



ఈగల ప్రభావంతో గురుకుల విద్యార్థులతోపాటు, సమీపంలో ఉన్న తమ గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నాం. కారణం ఎదైనా వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలుపై అధికారులు దృష్టి సారించాలి. ఈగల కుప్పలుతో భయానకర వాతావరణం నెలకొంది. అధికారులు తగు చర్యలు తీసుకోని రోగాల బారిన పడకుండా రక్షించాలి

– చెరుకూరి ప్రదీప్, శివాయిగూడెం సర్పంచ్

మరుగుదొడ్ల నిర్వహణపై అసంతృప్తి



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న జడ్జి జావీద్‌పాషా

ఖమ్మం లీగల్: తెలంగాణా రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జూనియర్ కళాశాలల్లో మరుగుదొడ్ల పరిస్థితులపై తనిఖీ నిర్వహిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావీద్ పాషా గురువారం శాంతినగర్ జూనియర్ కళాశాల మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లను వినియోగించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంచి సౌకర్యాలతో శౌచాలయాలను నిర్మించినా వాటిని వినియోగించకుండా అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే వాటిని వినియోగం తేవాలన్నారు.

టీపీసీసీ అధికార ప్రతినిధిగా వెంకటరత్నం

కూసుమంచి: మండలంలోని జక్కేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొరివి వెంకటరత్నంను టీపీసీసీ అధికార ప్రతినిధిగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నియమించారు. దీంతో గురువారం వెంకటరత్నంను మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవీరెడ్డితో పాటు పలువురు నాయకులు సన్మానించారు. శీలం లచ్చయ్య, శ్రీనివాసరావు, చంద్రయ్య, కోటయ్య, అంజయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పలువురికి రాజీనామా

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి మండలం బుడిదంపాడు, రాయగూడెం, రుక్కితండా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలు ఆ పార్టీకి గురువారం రాజీనామా చేశాయి. ఈ మేరకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంట నడవాలని నిర్ణయించుకున్నట్లు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన వారితో కలిసి ఆయన మాట్లాడుతూ పేదల పక్షన పోరాడేది పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాత్రమేనని తెలిపారు. రాజీనామా చేసిన వారిలో బానోతు అశోక్, లకావత్ రాములు, బానోతు దేవ్‌సింగ్, బాలాజీ, రామ్‌సింగ్, రాజు, వెంకటేశ్వర్లు, సత్యం, యుగేంధర్, వెంకన్న, సాంబయ్య, భిక్షం తదితరులు ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఖమ్మంగాంధీచౌక్: శ్రీ మిత్రా ఫౌండేషన్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్‌కుమార్ జన్మదినం సందర్భంగా గురువారం నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు రూ. 1.25 లక్షల విలువైన నిత్యావసరాలను అందజేశారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో రూ. 2.99 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను నిర్మించారు. సాయిబాబా ఆలయాల వద్ద అన్నదానం నిర్వహించారు. మై పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వృద్ధాశ్రమంలో రూ. 15 వేలు, ఆర్టీసీ కాలనీలో ఉన్న మానసిక దివ్యాంగుల పిల్లల ఆశ్రమానికి రూ. 5 వేలను అందజేశారు. వికాస తరంగిణి నిర్వాహకులకు రూ.20 వేలను అందజేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు, జిల్లా ఆర్యవైశ్య, నగర సంఘ ప్రతినిధులు వనమా వేణుగోపాల్‌రావు, గోళ్ల రాధాకృష్ణమూర్తి, శ్రీనివాస్, చారుగండ్ల నరసింహమూర్తి, మాశెట్టి వరప్రసాద్, రాయపూడి రవికుమార్, జయరాం, సీతయ్య, బలరామ్మూర్తి, శ్రీనివాస్, బొమ్మిడి సునీల్, యుగంధర్, రవి, నర్సింహారావు, రామారావు, రాయపూడి జనార్దన్ గుప్తా, రమేష్, పురుషోత్తం, రామకృష్ణ, వేణుగోపాల్, సీతారాములు, ప్రసాదరావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

మానేర్ లా కాలేజ్ విద్యార్థుల ప్రతిభ



బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

ఖమ్మంలీగల్: మూట్ కోర్ట్ పోటీల్లో ఖమ్మం మానేర్ లా కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. న్యాయ విద్యార్థులకు మూట్ కోర్ట్ కాంపిటీషన్‌ను హనుమకొండ జిల్లా కేంద్రంలోని యూనివర్సిటీ లా కాలేజీలో ఇటీవల పోటీలు నిర్వహించారు. ఈ న్యాయవాది కొలిపాక ప్రకాష్‌రావు జనన శతాబ్ది వేడుకలను పురస్కరించుకుని లా ఫైనల్ ఇయర్ విద్యార్థులకు పోటీలు ఏర్పాటు చేయగా మానేర్ లా కాలేజీ నుంచి పాల్గొన్న వెల్లంకి కృష్ణ, పులిపాటి ఏసుదాసు, కాలవ రాజా ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా బహుమతులు అందుకున్న వీరిని పలువురు అభినందించారు.

పొంగులేటి పరామర్శ

కూసుమంచి: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సాయాలు అందజేశారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సర్పంచ్ ఎరబోలు సూర్యనారాయణరెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

కూసుమంచి: మండలంలోపని ముత్యాలగూడెం గ్రామంలోని దుర్గమ్మ గుడిలో చోరీ జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ గేటు తాళం పగులగొట్టి ఆలయంలోకి ప్రవేశించిన హుండీని ఎత్తుకెళ్లారు. ఈ మేరకు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

కూసుమంచి: మండలంలోని జీళ్లచెరువు సమీపంలో ఖమ్మం–సూర్యాపేట జాతీయ రహదారిపై గురువారం జరిగిన ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన ఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, రేపాల గ్రామానికి చెందిన జల్లిపల్లి వీరస్వామి(60) తన బైక్‌పై ఖమ్మం నుంచి వెళుతుండగా జీళ్లచెరువు వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. స్థానికుల సమాచారంలో 108 సిబ్బంది అతన్ని ఆస్పత్రికి తరలించారు.

వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టంపై ఉద్యమించాలి

నేలకొండపల్లి: వ్యవసాయ కార్మిక సమగ్ర చట్టంపై ఉద్యమించాలని ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సీ.వై.పుల్లయ్య పిలుపునిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 29 వరకు తహసీల్దార్ కార్యాలయాల వద్ద, 30న కలెక్టరేట్ వద్ద చేసే ధర్నాపై మండలంలోని కోరట్లగూడెంలో గురువారం విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో భిక్షం, భారతమ్మ, వెంకటరత్నం, ఆంధ్రబాబు, వెంకయ్య, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ఉద్యమకారులకు గుర్తింపు



కూసుమంచి: ఉద్యమకారులను సత్కరిస్తున్న రాయల నాగేశ్వరరావు, నాయకులు

కూసుమంచి: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, ఉద్యమకారులకు తగిన గౌరవం, గుర్తింపు లభిస్తుందని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో మలిదశ తెలంగాణా ఉద్యమకారులైన చిన్నం సంగయ్య, మామిడి ఎల్లయ్యను సత్కరించారు. తెలంగాణా ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులను గెద్దనెక్కాక చిన్నచూపు చూసిన కేసీఆర్‌కు తగిన బుద్ధిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

నేలకొండపల్లి: టీపీసీసీ పిలుపులో భాగంగా దశాబ్ది దగా కార్యక్రమంలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. తొలుత ప్రధాన సెంటర్‌లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య నేతృత్వంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బొజ్జ సంధ్యారెడ్డి, నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి, శరత్, వెంకన్న, లక్ష్మీనారాయణ, గోళ్ల శ్రీనివాస్, రామకృష్ణ, గండు జానయ్య, గరిడేపల్లి రామారావు, పి.రవి, ఈవూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి, జెడ్పీటీసీ, పార్టీ మండలాధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, సర్పంచ్‌లు గడ్డి కొప్పుల రాజా, లింగయ్య, రవి పాల్గొన్నారు.



నేలకొండపల్లిలో దిష్టిబొమ్మ దహనం..



తిరుమలాయపాలెంలో..

'గృహలక్ష్మి'ని రూ.5 లక్షలకు పెంచాలి



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి రూ.5.50 లక్షలు కేటాయిస్తేనే నిధులు సరిపడక నాసిరకం ఇళ్లను నిర్మించారని, ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి కేటాయించిన రూ.3 లక్షలు ఇంటి నిర్మాణానికి ఎలా సరిపోతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు నిధులు పెంచాలని, కేంద్ర ప్రభుత్వం కూడా రూ.10 లక్షలు ఆవాస యోజన పథకం కింద నిధులు విడుదల చేయాలని, ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకరావాలన్నారు. గృహలక్ష్మి పథకం నిబంధనలను సడలించాలన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ఈ డిమాండ్లపై రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, వై.విక్రమ్, నాయకులు ఎస్‌కె మీరాసాహెబ్, ఎర్రా శ్రీనివాసరావు, భూక్యా శ్రీను, నవీన్ రెడ్డి, బోడపట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిలేని పాలన అందిస్తున్న మోదీ



ఖమ్మం మామిళ్లగూడెం: కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: దేశ ప్రధాని నరేంద్రమోదీ తొమ్మిదేళ్లలో అవినీతి లేని పాలన అందిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అన్నారు. మోదీ చేసిన అభివృద్ధిపై పల్లెపల్లెకు బీజేపీ, గడపగడపకు కమలం పువ్వు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు గురువారం నగరంలో కరపత్రాలు పంపిణీతోపాటు స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిగా నిలబెట్టేందుకు మోదీ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వెంకటనారాయణ యాదవ్, ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, నాయకులు భద్రం, రాంబాబు, నాగరాజు, రజినిరెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలనపై బీజేపీ పిలుపులో భాగంగా గురువారం మండలంలోని గూడురుపాడు, చిన్నతండాల్లో నాయకులు ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం, సిహెచ్.కృష్ణయ్య, నాగరాజు, అంజయ్య, ఎన్.రాంమోహన్ రెడ్డి, బానియానాయక్, కె. వెంకన్న, లక్ష్మారెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని రఘునాథపాలెంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తక్కెళ్లపల్లి నరేందర్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు ప్రసాద్, సంతోష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

25న సినీ సంగీత విభావరి

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఈనెల 25వ తేదీన రంగులలో కళవో.. పేరిట సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు స్వర సుధ మ్యూజిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్రాజు మాధవరావు తెలిపారు. సంస్థ కార్యాలయంలో గురువారం ఆయన కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. 25న సాయంత్రం 5 గంటలకు మొదలయ్యే కార్యకమంలో ప్రముఖ గాయకులతో గీతాల ఆలాపన, ఇతర కార్యక్రమాలు ఉంటాయన్నారు. సంస్థ ఉపాధ్యక్షుడు వీ.వీ.రెడ్డితో పాటు పీ.జే.వినయ్‌కుమార్, వూటుకూరి శ్రీనివాసరావు, కే.వీ.రమణారావు, వనం కృష్ణవేణి, పారుపల్లి సురేష్ పాల్గొన్నారు.

పంట కాల్వపై అక్రమ కట్టడాలు

నేలకొండపల్లి: వ్యవసాయ పంట కాల్వను పూడ్చి అక్రమ కట్టడాలను చేపడుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ పాలేరు డివిజన్ నాయకులు పసుమర్తి శ్రీనివాస్ గురువారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నేలకొండపల్లి ఎంచాయతీలో కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని, అక్రమంగా మట్టి తరలిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దేవాలయం భూముల ఆక్రమణ జరిగినా నిర్మాణాలను అడ్డుకోవటం లేదన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫొటోగ్రాఫర్ ప్రతిభ

తిరుమలాయపాలెం: కేరళ సంస్కృతి, సంప్రదాయాలపై ఇటీవల నిర్వహించిన వర్క్‌షాప్, పోటీల్లో మండలంలోని జింకలగూడెంకు చెందిన ఫొటోగ్రాఫర్ షేక్ మోహినుద్దీన్ ప్రతిభ కనబరిచారు. వివిధ రాష్ట్రాల నుండి ఫొటోగ్రాఫర్లు పాల్గొనగా ఆయన అవార్డు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఫొటోగ్రాఫర్లు మోహినుద్దీన్‌ను అభినందించారు.

నకిలీ విత్తన దందా అరికట్టడంలో విఫలం

ఖమ్మంమయూరిసెంటర్: రైతు వ్యతిరేక విధానాల వల్లనే రాష్ట్రంలో నకిలీ విత్తనాల దందా విచ్చలవిడిగా కొనసాగుతుందని, దీన్ని అరికట్టడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రం అచ్చయ్య, జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లులు విమర్శించారు. ఏఐపీకేఎస్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట నకిలీ విత్తనాల దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. నాగేశ్వరరావు, లక్ష్మణ్, అప్పారావు, నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, శంకర్, పులిగుజ్జు వెంకటస్వామి, కుర్ర వెంకన్న, మారుతి మల్లయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాల ఫలితమే స్వరాష్ట్రం



ఖమ్మంరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఇతరులు

ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని పలువురు అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా గురువారం అమర వీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. పలువురు ఉద్యమకారులను సన్మానించారు.

– ఖమ్మం నెట్‌వర్క్



నేలకొండపల్లిలో..



కూసుమంచిలో..



రఘునాథపాలెం: కోటపాడులో..



ఖమ్మం సహకారనగర్: టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో..



తిరుమలాయపాలెంలో..



త్రివేణి పాఠశాలలో అమరవీరులకు నివాళి..



ఖమ్మంరూరల్: హార్వెస్ట్ స్ప్రింగ్‌లీఫ్‌లో ..



ఖమ్మం సహకారనగర్: న్యూవిజన్‌లో..